**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేదీ : 22 సెప్టెంబర్, 2018.

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : అర్హత కలిగిన విఆర్వోలకు పదోన్నతులు కల్పించడం, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...**

రాష్ట్రంలో విఆర్వోలు ప్రభుత్వ కార్యక్రమాలను క్రింది స్థాయిలో అమలు చేస్తూ గ్రామ పరిపాలనలో కీలక బాధ్యత పోషిస్తున్నారు. వీరిలో అనేక మందికి అర్హతలు ఉన్నప్పటికీ ఎటువంటి పదోన్నతులకు నోచుకోవడం లేదు. విఆర్వోలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించే విషయంలోనూ వివక్షత పాటిస్తున్నారు. రాష్ట్ర వ్యాపితంగా 2500 విఆర్వో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా విఆర్వోలపై పనిభారం పెరుగింది. పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ పథకాల ఆన్‌లైన్ వంటి పనులు కూడా విఆర్వోలే నిర్వహించాల్సి వస్తోంది. ఉన్న జివోలు అమలు చేయనందున విఆర్వోలు సర్వీసు విషయంలో నష్టపోతున్నారు. రెగ్యులరైజేషన్, ఇంక్రిమెంట్లు వంటివి సకాలంలో జరగడం లేదు. అనేక చోట్ల విఆర్వోలకు డిఏ ఇవ్వడం లేదు. వీరి సమస్యలను పరిష్కరించి అర్హత కలిగినవారందరికీ పదోన్నతులు కల్పించాలని ఖాళీగా ఉన్న విఆర్వో పోస్టులను భర్తీ చేయడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి